## దేవుడు లింగబేధాన్నిబట్టి  పరలోక బహుమానాలను ఇస్తాడా?

**Key Term**
**δοῦλε**
*doulos* = slave, servant

ఎంతమాత్రము కాదు! కొన్ని క్రైస్తవేతర మతవిశ్వాసాలలో, వారియొక్క దేవుళ్ళు స్త్రీ పురుషుల లింగబేధాన్నిబట్టి వారికి పరలోక ఆశీర్వాదాలను యిచ్చేవారుగా వున్నారు. హైందవత్వము, భౌద్ధమతం, ఇస్లాం, మార్మనిజమ్‌లలో స్త్రీల కంటే పురుషులు ఎక్కవగా పరమానందాన్ని అనుభవించేవారుగా వుంటారు. పురుషులకైతే అత్యధిక బహుమానాలు, స్త్రీలకేమో పునర్జన్మ సిద్ధాంత ప్రకారము అసమానత్వం, పురుషవాంఛను తీర్చే నియమం, పిల్లలకు జన్మనిచ్చే సాధనంగా ఎంచబడింది.  అయితే క్రైస్తవ వేదాంతము ఇలాంటిది కాదు. జీవశాస్త్రపరముగా (లింగబేధం) కాక, దేవుడు తన చిత్తానుసారముగ్గా స్త్రీ పురుషులిద్దరికి సమాంతర దీవెనలను అనుగ్ర హించేవాడుగా వున్నాడు.

"అతడు భళా, మంచిదాసుడా, నీవు ఈ కొంచెములో నమ్మకముగా వుంటివి గనుక పది పట్టణములపై అధికారివై యుండుమని వానితో చెప్పెను" (లూకా 19:17)

**వారసత్వమును గూర్చిన పాతనిబంధన చట్టాలు ... పిమ్మట క్రీస్తు ద్వారా మార్పు!**

పాతనిబంధనలో వారసత్వమును గూర్చిన చట్టాలు జేష్టకుమారునికి వర్తించేవిగా వున్నాయి. రెండవ, మూడవ లేక కుమార్తెలకు స్వాస్థ్యము తక్కువస్థాయిలో నియమించబడింది. జేష్ఠకుమారుడు శ్రేష్టమైన ఆశీర్వాదమునకు, సంపదకును,, ఘనతకును అర్హుడుగా ఎంచబడ్డాడు.

**ఈ ప్రక్రియ దేవుని నిత్మ ప్రణాళికా స్వాస్థ్యానికి సానుకూలముగా లేదని మనకెలా తెలుస్తుంది?**

యేసు దీనిని గూర్చిన స్పష్టతను మనకందించాడు. కొండమీద ప్రసంగములో (మత్తయి 5-7) అధ్యాయాలలో, యేసు తన మాటలు వినుచున్నవారందరితో మాట్లాడుతూ - "నీతికార్యాలు, పరిచర్య, ప్రార్థన, ఉపవాసము, ధర్మకార్యాలు, హింసింపబడుట" వంటి వాటిలో స్త్రీ పురుషులిద్దరూ బహుమతులు పొందుకుంటారని తెలియచేసాడు. (కొద్దిమంది మనుష్యులకు కనబడవలెనని చేసి వారి ద్వారా ముందుగానే ఘనతనొందారు). అయితే రహస్యమందున్న దేవునికి కనబడవలెనని చేసేవారికి ఆయన గొప్ప బహుమానాలిస్తాడు (మత్తయి 6:4,6,18) దీనికి అనుగుణంగా

"మనుష్యులు పైరూపమును లక్ష్యపెట్టుదురు గాని యెహోవా హృదయమును లక్ష్యపెట్టును" (1సమూయేలు 16:7).

ప్రజలు ఆశీర్వాదముగా భావించే తలంపునకు యేసు సవాలుతోకూడిన ఆశ్చర్యాన్ని తెలియచేసాడు. (లూకా 11:27) "నిన్ను మోసిన గర్భమును నీవు కుడిచిన స్తనములును ధన్యములైనవి" ఇట్టి ఆశీర్వాదపు భావన హెబ్రీ స్త్రీలలో ఎవరైనా ఒక గొప్ప కుమారుని లేక భర్తను కలిగివున్నప్పుడు, అట్టివారు ప్రజలచేత ఘనులుగా ఎంచబడేవారు. అయితే యేసు దీని విషయమై స్పంధించి "దేవునివాక్యము విని దానిని గైకొనువారు మరి ధన్యులు" (లూకా 11:28) అనే పరలోక సత్యాన్ని తెలియచేసాడు. వినేవారెవరు? గైకొనేవారెవరు? మరింత ధన్యులెవరు? ప్రతి ఒక్కరూ! వారు స్త్రీలైనా పురుషులైనా దేవుని వాక్యమును అనుసరించే ప్రతి ఒక్కరికి ఆశీర్వాదాలు బహుమానాలు ఇవ్వబడుతాయి. భాగ్యవంతులమగుటకు మనము సమాంతర వారసులము.

### ప్రస్తుతం నీవు చూసే విధానము

"భళా నమ్మకమైన మంచి దాసుడా" (మత్తయి 25:21) అనే వాక్యముపై దృష్టి పెట్టుము. దేవుడు తనకు విధేయులైనవారిని ప్రశంసిస్తుండగా, నీకు ఎవరు గుర్తొస్తున్నారు? ఇట్టి ప్రశంస కేవలం పురుషులకే అని అనుకుంటున్నావా? దేవుడు నమ్మకమైన స్త్రీలకు ఐదు లేక పది పట్టణాలపై అధికారాన్ని అప్పగించడా? (లూకా 19)? స్త్రీలు పరలోకములో ఎక్కడ కనిపిస్తారో నీకు తెలుసా? వారు ఎక్కడో వెనుకవైపు ఒక మూలన వుంటారా? తమకుతాము ముందుకు వచ్చే ప్రయత్నం చేస్తుంటారా? నిత్యత్వము నిమిత్తము పురుషులకు సేవచేయుటకై వారి చుట్టూ తిరిగేవారుగా వుంటారా? వారు చూపిన విశ్వాస విధేయతలనుబట్టి యేసుద్వారా బహుమానాలను పొందుకునేవారుగా వుంటారా? సెలా.

## దేవుడు విధేయతను బట్టి బహుమానాలిస్తాడే తప్ప జీవశాస్త్రాన్ని (లింగబేధం)బట్టి కాదు

**ముగింపు**

నిత్య కుటుంబముపై నీ దృష్టిని నిలుపుము. యేసుకు పెండ్లికుమార్తె హృదయము తెలుసు. ఆయన నీ యథార్థ హృదయమును ఎరిగివున్నాడు 'తనయెడల యథార్థ హృదయముగలవారిని బలపరుచుటకై యెహోవా కనుదృష్టి లోకమందంతట సంచారము చేయుచున్నది'' (2దిన. 16:09).
దీనమనస్సుతో దేవునిపట్ల విధేయత చూపించే స్త్రీ పురుషులిరువు ఆయన సన్నిధిలో ఆశీర్వదించబడుతారు.

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అధ్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?